
సాక్షి
ఒడిశా
గురువారం । 13 । జూన్ । 2024



శ్రీమందిరం ఆదాయం లెక్కింపు

నగదు	రూ.5,03,815
బంగారం	3 గ్రాముల 220 మిల్లీ గ్రాములు
వెండి	99 గ్రాముల 820 మిల్లీ గ్రాములు

– భువనేశ్వర్/పూరీ



జగన్నాథ రథ చక్రాలు సిద్ధం

పూరీ శ్రీజగన్నాథుని రథయాత్ర దగ్గర పడుతున్న కొద్దీ రథాల తయారీ ప్రక్రియ వేగం పుంజుకుంటోంది.

- 8లో



గంజాయి పట్టివేత

మల్కన్‌గిరి జిల్లాలోని కలిమెల సమితి సుదకొండ గ్రామం వద్ద మంగళవారం రాత్రి గంజాయి పట్టుబడింది.

- 8లో

మోహన్ చరణ్ అనే నేను...!



రాష్ట్ర కొత్త మంత్రి మండలితో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తదితరులు

- ఒడిశా 15వ ముఖ్యమంత్రిగా మోహన్ చరణ్ మాఝీ
- కొలువుదీరిన బీజేపీ కొత్త ప్రభుత్వం
- ప్రమాణ స్వీకారం చేసిన మంత్రివర్గం

భువనేశ్వర్: ఒడిశా 15వ ముఖ్యమంత్రిగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, 4 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన మోహన్ చరణ్ మాఝీ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. అతను ఒడిశాలో మొదటి బీజేపీ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి, ఒడిశా 3వ గిరిజన ముఖ్యమంత్రిగా స్థానం సాధించారు. అతనితో పాటు ఇద్దరు డిప్యూటీలు కనక వర్ధన్ సింగ్‌దేవ్, ప్రభాతి పరిడాలు ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

సంతాల్ జాతికి చెందిన 52 ఏళ్ల మోహన్ చరణ్ మాఝీ, కాంగ్రెస్ దివంగత హేమానంద బిశ్వాల్, గిరిధర్ గొమాంగో తర్వాత రాష్ట్రానికి మూడో గిరిజన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం విశేషం. 1997 నుంచి 2000 వరకు సర్పంచ్‌గా తన రాజకీయ జీవితం ప్రారంభించిన ఆయన వివాదాస్పద మరియు సరళమైన స్వభావానికి ప్రసిద్ధి చెందారు. రాష్ట్ర గవర్నర్ రఘుబర్ దాస్ వారితో ప్రమాణ స్వీకారం, గోప్యతా ప్రమాణం చేయించారు.

హాజరైన అగ్రనేతలు

ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలతో సహా దేశ వ్యాప్తంగా ఉన్న పలువురు అగ్రనేతలు హాజరయ్యారు. వీరి సమక్షంలో ఎనిమిది మంది కేబినెట్ మంత్రులు, 5 మంది సహాయ మంత్రులు కూడా ప్రమాణం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్, జుయల్ ఓరం, జేపీ నడ్డా, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిజూ జనతా దళ్ అధ్యక్షుడు నవీన్ పట్నాయక్ కూడా కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.



ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న మోహన్‌చరణ్ మాఝీ



ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న కనకవర్ధన్ సింగ్ దేవ్



ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న ప్రభాత పరిడా



మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న పారాదీప్ ఎమ్మెల్యే సంపద్ స్వంయి



పాలొసారా ఎమ్మెల్యే గోకులనంద మల్లిక్



సుకింద ఎమ్మెల్యే ప్రదీప్ బాల్ సామంతా



ధామ్‌నగర్ ఎమ్మెల్యే సూర్యవంశీ సూరజ్



జుషిపూర్ ఎమ్మెల్యే గణేష్ రాంసింగ్ ఖుంటియా



మొరొడా ఎమ్మెల్యే కృష్ణచంద్ర మహాపాత్రో



గోపాల్‌పూర్ ఎమ్మెల్యే బిభూతి జెనా



లొయిసింగ ఎమ్మెల్యే ముఖేష్ మహాలింగ్



చిలికా ఎమ్మెల్యే పృథ్వీరాజ్ హరిచందన్



డెంకనాల్ ఎమ్మెల్యే కృష్ణచంద్ర పాత్రో



కుచిండా ఎమ్మెల్యే రబీ నారాయణ్ నాయక్



బజ్‌రాజ్‌నగర్ ఎమ్మెల్యే సురేష్ పూజారి



ఉమ్మర్‌కోట్ ఎమ్మెల్యే నిత్యానంద గోండ్

న్యూస్‌రీల్

మంత్రి మండలికి గవర్నర్ ఆమోదం

భువనేశ్వర్: రాష్ట్రంలో తొలిసారిగా ఏర్పాటైన భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం మంత్రి మండలి బుధవారం ప్రమాణ స్వీకారం చేసింది. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి సిఫారసు మేరకు రాష్ట్ర గవర్నర్ రఘుబర దాస్ కేబినెట్, సహాయ మంత్రులతో కొత్త మంత్రి మండలి సభ్యులను ఆమోదించారు. ముఖ్యమంత్రితో సహా కొత్త మంత్రి మండలిలో సమగ్రంగా 16 మంది ఉన్నారు. సర్కారియా కమిషను సిఫారసు మేరకు సభలోని సభ్యుల్లో 15 శాతం పరిమితితో మంత్రి మండలి ఖరారు చేసినట్లు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి
మోహన్ చరణ్ మాఝి
ఉప ముఖ్యమంత్రులు
కనక వర్ధన్ సింగ్‌దేవ్
ప్రభాతి పరిడా
మంత్రులు
సురేష్ పూజారి
రబి నారాయణ నాయక్
నిత్యానంద గోండ్
కృష్ణ చంద్ర పాత్రో
పృథ్వీరాజ్ హరిచందన్
డాక్టర్ ముఖేష్ మహాలింగ్
బిభూతి భూషణ్ జెనా
డాక్టర్ కృష్ణచంద్ర పాత్రో
సహాయ మంత్రులు
గణేష్ రామ్ సింఘ్ ఖుంటియా
సూర్యవంశి సూరజ్
ప్రదీప్ బాలా సామంత
గోకులానంద మల్లిక్
సంపద్ చంద్ర స్వంయి

మాజీ సీఎం నవీన్‌తో సస్మిత భేటీ



మాజీ సీఎం నవీన్‌తో వివిధ జిల్లా పరిషత్‌ల అధ్యక్షులు

కొరాపుట్: బిజూ జనతా దళ్ అధ్యక్షుడు, మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌ను కొరాపుట్ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు సస్మిత మెలక కలుసుకున్నారు. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి జిల్లా పరిషత్ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు నవీన్ నివాస్‌కి తరలివెళ్లారు. వీరిలో సస్మితా కూడా ఉన్నారు. ఓటమికి కుంగిపోకుండా మరలా పార్టీ వైభవానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. వీరందరినీ నవీన్ ఆప్యాయంగా పలుకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల్లోనే ఉండి పనిచేయాలని ఆదేశించారు.

తైక్వాండో పోటీల్లో చిన్నారుల ప్రతిభ



పతకాలతో కొరాపుట్ చిన్నారులు

జయపురం: కటక్ జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ఈనెల 7, 8, 9 తేదీల్లో జరిగిన మూడో రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో కొరాపుట్ జిల్లా చిన్నారులు ప్రతిభ కనబర్చారు. మొత్తం 13 బంగారు పతకాలతో పాటు, 6 వెండి పతకాలు, 10 కాంస్య పతకాలను గెలుచుకున్నారు. కొరాపుట్ కంబాట్ తైక్వాండో అకాడమీలో శిక్షణ పొందుతున్న 13 మంది ఈ పోటీల్లో పాల్గొన్నట్లు కోచ్ రంజిత్ కుమార్ దొళాయి వెల్లడించారు. విజయం సాధించిన పలువురు అభినందించారు.

పిడుగు పాటుకు యువకుడి మృతి

రాయగడ: జిల్లాలోని చందిలి పోలీస్‌స్టేషన్ పరిధి చిన్న చందిలి గ్రామంలో మంగళవారం సాయంత్రం పిడుగు పడటంతో ఒక యువకుడు మృతి చెందగా, మరొకరు తీవ్ర గాయాలకు గురయ్యారు. మృతుడు గ్రామానికి చెందిన దసన్న సరక కొడుకు కృష్ణ సరక(32)గా గుర్తించారు. అదేవిధంగా ఈ ప్రమాదంలో గాయపడిన వ్యక్తి సంతోష్ హికకగా సమాచారం. వివరాల్లోకి వెళ్తే.. మంగళవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో సంతోష్, కృష్ణలు ఒక చెట్టు కింద తలదాచుకున్నారు. అదే సమయంలో పిడుగు చెట్టుపై పడడంతో సంఘటన స్థలంలోనే కృష్ణ మృతి చెందగా అతనితో ఉన్న సంతోష్ గాయాలకు గురయ్యాడు.

కొత్త మంత్రి మండలి తొలి సమావేశం

భువనేశ్వర్: రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా మోహన్ చరణ్ మాఝీ ప్రమాణ స్వీకారం చేసిన కొన్ని గంటల స్వల్ప వ్యవధిలో తొలి మంత్రి మండలి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పూరీ శ్రీజగన్నాథ దేవస్థానం మొత్తం 4 ద్వారాలను గురువారం నుంచి తిరిగి తెరవాలని నిర్ణయించడం విశేషం. సులభ దర్శనం కోసం దేవస్థానం అన్ని ద్వారాలు తెరవాలని భక్తజనం గత కొద్ది రోజులుగా అభ్యర్థిస్తున్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే తక్షణమే ఈ సౌలభ్యం పునరుద్ధరిస్తామని ఎన్నికల హామీల్లో ప్రధానమైనదిగా పేర్కొన్నారు. ఆ మాట ప్రకారం తొలి నిర్ణయం శ్రీమందిరం 4 ద్వారాలు తెరిచేందుకు తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాలు

- మంత్రులందరి సమక్షంలో పూరీ జగన్నాథ ఆలయానికి 4 ప్రవేశ ద్వారాలు తెరవబడతాయి.
- పూరీ శ్రీజగన్నాథ ఆలయానికి రూ.500 కోట్ల కార్పస్ ఫండ్‌కు ఆమోదం.
- రైతులకు కొత్త విధానం కింద వరి కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.3,100 అందించబడుతుంది. 100 రోజుల తర్వాత విధానం సిద్ధంగా ఉంటుంది.
- సుభద్రా యోజన కింద ప్రతి మహిళకు రూ.50,000 నగదు వోచర్లు ఇవ్వాలి. 100 రోజుల తర్వాత దీన్ని అమలు చేయాలని మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖకు ఆదేశాలు జారీ చేశారు.

● ప్రత్యేక ఆహ్వానం



ఒడిశా ముఖ్యమంత్రిగా నియమితులైన మోహన్ చరణ్ మాఝీ తన ప్రమాణ స్వీకారానికి ముందు బుధవారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ప్రమాణ స్వీకారానికి ప్రత్యేకంగా ఆహ్వానించి, ఆశీర్వాదం తీసుకున్నారు. – భువనేశ్వర్

కేంద్ర మంత్రులతో ఎంపీ బలభద్ర భేటీ



కేంద్రమంత్రి జుయల్ ఓరంతో ఎంపీ బలభద్ర మఝి



రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో...

కొరాపుట్: ఒడిశా రాష్ట్రం నుంచి నూతనంగా కేంద్రంలో మంత్రి పదవులు పొందినవారితో నబరంగ్‌పూర్ పార్లమెంట్ సభ్యుడు బలభద్ర మఝి భేటీ అయ్యారు. బుధవారం మంత్రులతో విడిగా సమావేశమయ్యారు. కేంద్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి జుయల్ ఓరంతో నియోజకవర్గ సమస్యలు వివరించారు. గత 25 ఏళ్లుగా ఓరంకి నబరంగ్‌పూర్‌తో అనుబంధం ఉంది. 2000లో ఎన్‌డీఏ ప్రభుత్వంలో ఓరం ఇదే పదవిలో ఉంటూ ఈ నియోజకవర్గంలో అనేక వంతెనల నిర్మాణానికి సహాయ సహకారాలు అందజేశారు. ప్రస్తుతం కూడా అదేవిధంగా సాయం అందజేస్తామని బలభద్ర మఝికి హామీ ఇచ్చారు. కేంద్ర రైల్వే, ప్రజా సంబంధాలు శాఖ మంత్రి అశ్వినీ శ్రీవైష్ణవ్‌తో కూడా సమావేశమయ్యారు. నబరంగ్‌పూర్–జయపూర్–మల్కన్‌గిరిల మధ్య జరుగుతున్న రైల్వే లైన్ నిర్మాణం కోసం వివరించారు. ఈ పనులు త్వరగతిన పూర్తవ్వడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో అశ్విని ఈ ప్రాంతంలో పర్యటించేటప్పుడు తనతో బలభద్రని తోడ్కొని వెళ్లేవారు. వారిద్దరి మధ్య స్నేహ సంబంధాలు గుర్తుచేస్తూ భేటీ కొనసాగింది. కేంద్ర విద్యామంత్రితో బలభద్ర గౌరవ పూర్వకంగా కలుసుకున్నారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన నబరంగ్‌పూర్ పార్లమెంట్ స్థానంకి విద్యారంగంలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

దీర్ఘకాలం తర్వాత ఇద్దరు డిప్యూటీ సీఎంలు

భువనేశ్వర్: రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రుల పరంపర దీర్ఘకాలం తర్వాత తారస పడడం విశేషం. ఒడిశాలో 25 ఏళ్ల తర్వాత ముఖ్యమంత్రి ఇద్దరు ఉప ముఖ్యమంత్రుల సహకారంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర బీజేపీ తొలి ముఖ్యమంత్రిగా మోహన్ చరణ్ మాఝీ, ఉప ముఖ్యమంత్రులుగా కనకవర్ధన్ సింగ్‌దేవ్, ప్రభాతి పరిడా ప్రమాణ స్వీకారం చేశారు. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ప్రభుత్వ ఏర్పాటులో ప్రయోగాన్ని భారతీయ జనతా పార్టీ ఒడిశాలో ప్రవేశపెట్టినట్లు పేర్కొంటుంది. వాస్తవానికి 1995–98లో జానకీ వల్లభ్ పట్నాయక్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో హేమానంద బిశ్వాల్, బసంత బిస్వాల్ ఉప ముఖ్యమంత్రులుగా పనిచేశారు.

ఉప ముఖ్యమంత్రుల విశేషాలు

పట్నాగఢ్ పూర్వపు రాజ కుటుంబానికి చెందిన సీనియర్ భారతీయ జనతా పార్టీ నాయకుడు కనక వర్ధన్ సింగ్‌దేవ్ (కేవీ) 6 సార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిత్యం వహించారు. ప్రభాతి పరిడా నిమాపడా నియోజకవర్గం నుంచి రాష్ట్ర శాసనసభకు తొలిసారి ఎన్నిక కావడం విశేషం. కనక వర్ధన్ సింగ్‌దేవ్ 2013 నుంచి 2016 వరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర విభాగానికి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. అతను 2000 నుంచి 2009 వరకు బీజేడీ - బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా వ్యవహరించారు. అతని భార్య సంగీతా కుమారి సింగ్ దేవ్ బొలంగీర్ లోక్‌సభ స్థానం నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 1990లో జనతా దళ్‌కు చెందిన బిబేకానంద మెహెర్‌పై కేవలం 1,925 ఓట్ల తేడాతో ఓటమి తర్వాత 1995, 2000, 2004, 2009 మరియు 2014లో వరుసగా 5 సార్లు పట్నాగఢ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలిపొందారు. అతను 2019లో సీటును కోల్పోయారు. అయితే ఐదేళ్ల తర్వాత 1,357 ఓట్ల స్వల్ప తేడాతో బిజూ జనతా దళ్ అభ్యర్థి సరోజ్ కుమార్ మెహెర్‌పై గెలుపొందారు. సామాజిక కార్యకర్త ప్రభాతి పరిడా 3 వరుస పరాజయాల తర్వాత బిజూ జనతా దళ్ అభ్యర్థి దిలీప్ కుమార్ నాయక్‌పై 4,588 ఓట్ల ఆధిక్యతతో పూరీ జిల్లా నిమాపడా స్థానం నుంచి తొలిసారిగా గెలిచారు. ఆమె 2009 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా, 2014, 2019లో బీజేపీ అభ్యర్థిగా వరుసగా 3 సార్లు పోటీచేసి ఓటమి చవిచూశారు.

క్లుప్తంగా

అభినందనలు



ఒడిశా నూతన డిప్యూటీ సీఎంలు కనకవర్ధన్ సింగ్‌దేవ్, ప్రభాతి పరిడాలను నబరంగ్‌పూర్ బీజేపీ ఎమ్మెల్యే గౌరీ శంకర్ మజ్జి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బుధవారం భువనేశ్వర్‌లోని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. – కొరాపుట్

మాజీ సీఎం నవీన్‌తో సీనియర్ నాయకుల భేటీ



మాజీ సీఎం నవీన్‌తో బీజేడీ నాయకులు

రాయగడ: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేడీ ఘోర పరాజయం పొందింది. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం పిలుపు మేరకు రాజధాని భువనేశ్వర్‌కు ఆ పార్టీ సీనియర్ నాయకులు బుధవారం వెళ్లారు. నవీన్ నివాసంలో మాజీ ముఖ్యమంత్రి, బీజేడీ అధ్యక్షుడు నవీన్ పట్నాయక్‌తో భేటీ అయ్యారు. రాయగడ జిల్లా బీజేడీ అధ్యక్షుడు నెక్కంటి భాస్కరరావు, మాజీ మంత్రి దేవీప్రసాద్ మిశ్రో, అరుణ్ సాహు తదితర సీనియర్ నాయకుల ఉన్నారు.

మిల్లెట్ మిషన్ కేంద్రం పరిశీలన



మహిళలతో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు

కొరాపుట్: జిల్లాలో సమిలిగుడ సమితి రాజ్‌పుట్ గ్రామంలోని మిల్లెట్ మిషన్ కేంద్రాన్ని కలెక్టర్ వి.కీర్తివాసన్, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు బుధవారం పరిశీలించారు. ఈ గ్రామంలో మహిళలు మిలెట్లు ద్వారా అనేక ఆహార ఉత్పత్తులు తయారు చేస్తున్నారు. వీరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సాయంతో పాటు, ఉత్పత్తిలో సహకారం అందిస్తున్నాయి. వీరి ఉత్పత్తులకు అవసరమైన మార్కెట్ అవకాశాలు కల్పిస్తున్నారు. వీరికి కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇచ్చే అవకాశం ఉంది. అందుకే వీరి ఉత్పత్తుల ప్రదర్శన కోసం కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులను ఆహ్వానించారు. మిషన్ పనితీరుని కలెక్టర్‌తో వెళ్లి అధికారులు పరిశీలించారు.

మల్లిఖార్జున ఖర్గేతో ఎమ్మెల్యే బాహిణీపతి భేటీ



మల్లిఖార్జున ఖర్గేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బాహిణీపతి

కొరాపుట్: ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో కొరాపుట్ జిల్లా జయపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే తారాప్రసాద్ బాహిణీపతి న్యూఢిల్లీలో బుధవారం సమావేశమయ్యారు. బాహిణీపతి 2000, 2004 ఎన్నికల్లో కొరాపుట్ అసెంబ్లీ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిపొందారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజన చట్టంతో కొరాపుట్ ఎస్సీ కేటగిరిగా మారింది. దీంతో తన రాజకీయ జీవితం జయపూర్‌కి మార్చారు. అక్కడ 2014, 2019, 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున మరలా గెలిచి సత్తాచాటారు. ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెస్ శాసనసభ పక్షనేత పదవి కోసం అతని తరుపున సీనియర్ నేతలు మాట్లాడుతున్నారు. ఈ నేపథ్యంలో ఏఐసీసీ అధ్యక్షుడితో బాహిణీపతి భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

ఆమదాలవలస : ప్రకృతి వ్యవసాయంతో అధిక పంట దిగుబడులు సాధించవచ్చునని రాష్ట్ర ప్రకృతి వ్యవసాయ విభాగం ఎన్ఎఫ్ఏ రాజా అన్నారు. బుధవారం నిమ్మతొర్లాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై సిబ్బంది సమీక్ష నిర్వహించారు. ముందుగా రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న క్షేత్రాలను, ఏ–గ్రేడ్ మోడల్స్‌ను సందర్శించారు. రైతుల వివరాలను ఐసీఆర్‌పీ రికార్డ్స్‌లో కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. నవధాన్యాలు వేసిన రైతుల వివరాలను, సాగులో ఆచరించిన పద్ధతులను విధిగా రికార్డు చేయాలన్నారు.



జగన్నాథ రథ చక్రాలు సిద్ధం

• నాలుగు స్తంభాలు తయారీ మరూ



రథ స్తంభాలకు కళాకృతులు చెక్కుతున్న రూపకార వడ్రంగి కార్మికుడు



రథాల పట్టు బిగుస్తున్న వడ్రంగి సేవకులు



స్తంభాల తయారీలో కోత కార్మికులు

భువనేశ్వర్: పూరీ శ్రీజగన్నాథుని రథయాత్ర దగ్గర పడుతున్న కొద్దీ రథాల తయారీ ప్రక్రియ వేగం పుంజుకుంటోంది. సంప్రదాయ శైలితో ఈ పనులు అంచెలంచెలుగా నిర్ధారిత సమయంలో పూర్తి చేయడంలో వడ్రంగి, కమ్మరి ఇతరేతర అనుబంధ వర్గాల కార్మికులు నిరవధికంగా శ్రమిస్తున్నారు. ఏటా స్వామివారి యాత్ర కోసం కొత్తగా 3 భారీ రథాలు నిర్మించడం ఆచారం. ఈ రథాలకు సమగ్రంగా 42 చక్రాల తయారీని పూర్తి చేసి సిద్ధం చేశారు. చక్రాల తయారీ ఒక దశకు పుంజుకోవడంతో రథ చక్రాలు అమర్చేందుకు అవసరమైన ఇరుసు తయారీ చేపట్టి భంవురి జాతర పురస్కరించుకుని లాంఛనంగా ఒక్కో రథం ఇరుసుకు 2 చొప్పున చక్రాలు అమర్చారు. ఈ క్రమంలో ఇరుసు నిర్మాణం తుది దశకు చేరుకోవడంతో రథం పైఅంతస్తుల తయారీకి శ్రీకారం చుట్టారు. వీటి కోసం నాలుగు స్తంభాల్లో అంతస్తు వేదిక తయారీ ఊపందుకుంది. ఆచారం ప్రకారం త్వరలో జరగనున్న స్నాన (జ్యేష్ఠ) పూర్ణిమ తిథి నాటికి ఈ నిర్మాణం పూర్తి చేస్తారు. ఈ సమగ్ర ప్రక్రియని చక్రం – ఇరుసు – అంతస్తుగా పేర్కొంటారు. నాలుగు స్తంభాల ఆధారంతో రథం పైభాగం పనులు పూర్తి అవుతున్న కొద్దీ రథం రూపు స్పష్టమవుతుంది. నింగిని తాకేస్థాయి భారీ రథాల నిలకడకు ఈ స్తంభాలతో నిర్మితమైన తొలి అంతస్తు రథానికి మూలాధారంగా నిలుస్తుంది. ఒక్కో రథానికి 4 చొప్పున 3 రథాలకు 12 దృఢమైన స్తంభాలతో ఇరుసు పైఅంతస్తు తయారీ పనులు చకచకా సాగుతున్నాయి.

కార్మికులదే కీలక పాత్ర

రథాల తయారీ పనుల్లో వడ్రంగి కార్మికులతో భొయి కార్మికులు కీలక పాత్ర పోషిస్తారు. వీరితో అమీన్, కోత కార్మికులు, రూపకారులు, చిత్రకారులు, ఇతరేతర సహాయ కార్మికులు నిత్యం పనుల్లో క్రమం తప్పకుండా పాలుపంచుకుంటారు. యాత్ర దగ్గర పడుతున్న తయారీ పనుల్లో కార్మికుల నియామకం పరిమితి అంచెలంచెలుగా విస్తరిస్తారు. నిత్యం ఉదయం 8 గంటల నుంచి సంధ్య వేళ వరకు నిర్విరామంగా వీరంతా శ్రమిస్తారు. పైఅంతస్తు తయారీ పుంజుకుంటుండడంతో నాలుగు స్తంభాల అలంకరణ పనుల్లో రూపకారులు, చిత్రకారులు నిమగ్నమై ఉన్నారు. స్తంభాల అలంకరణకు సింహ ఆకృతులను రూపకారులు తయారు చేయడంతో చిత్రకారులు ఆకర్షణీయమైన రంగులతో అలంకరించడంలో తలమునకలై ఉన్నారు.





రథ స్తంభాల అలంకరణ కోసం సిద్ధమైన కొయ్య సింహాకృతులు



స్తంభాల అలంకరణకు రంగులు దిద్దుతున్న చిత్రకార కార్మికులు



నిప్పు రవ్వలు చిమ్ముతున్న కమ్మరి పనులు

ప్రధాని మోదీకి స్వాగతం



రాజ్ భవన్ దగ్గర ప్రధాని మోదీకి స్వాగతం పలికిన గవర్నర్ రఘుబర్ దాస్



విమానాశ్రయంలో స్వాగతం పలికిన మోహన్ చరణ్ మాఝి

భువనేశ్వర్: రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ తొలి ప్రభుత్వం, మంత్రి మండలి ప్రమాణ స్వీకారోత్సవానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రానికి రావడంతో స్థానిక బిజూ పట్నాయక్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కాబోయే ముఖ్యమంత్రి హోదాలో మోహన్ చరణ్ మాఝి గవర్నర్‌తో కలిసి స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి రాజ్‌భవన్‌కు చేరుకున్న ప్రధాని నరేంద్రమోదీకి రాష్ట్ర గవర్నర్ రఘుబర్ దాస్ సాదరంగా స్వాగతం పలికారు.

రచనలపై దృష్టి సారించాలి



మధులత రాసిన థెర్మో డైనమిక్స్ పుస్తకం ఆవిష్కరిస్తున్న వీసీ రజని, రిజిస్ట్రార్ సుజాత

ఎచ్చెర్ల క్యాంపస్: బోధన సిబ్బంది రచనలపై దృష్టి పెట్టాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేఆర్ రజిని అన్నారు. మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం అధ్యాపకురాలు డాక్టర్ నీలాపు మధులత సంపాదకీయంలో రచించిన థెర్మో డైనమిక్స్ పుస్తకాన్ని వర్సిటీలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయిత మాట్లాడుతూ మెకానికల్, మెరైన్ ఇంజినీరింగ్ విద్యార్థులకు ఈ పరిశోధన పుస్తకం ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు, విషయ పరిజ్ఞానం వృద్ధి చెందేలా రచన చేసినట్లు వివరించారు. ఆంధ్రా విశ్వవిద్యాలయం అధ్యాపకుల సహకారంతో రచించినట్లు చెప్పారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ పి.సుజాత పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత



గంజాయితో పట్టుబడిన నిందితులు



రాయగడ: గంజాయితో పట్టుబడిన నిందితుడు

మల్కన్‌గిరి: జిల్లాలోని కలిమెల సమితి సుదకొండ గ్రామం వద్ద మంగళవారం రాత్రి కలిమెల పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సమయంలో తెలంగాణకు అక్రమంగా బైక్‌పై తరలిస్తున్న గంజాయిని పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. పెట్రోలింగ్‌లో ఉన్నటువంటి పోలీసులు వాహన తనిఖీలు చేపడుతున్నారు. ఆ సమయంలో నలుగురు యువకులు రెండు ద్విచక్ర వాహనాలపై గంజాయిని తెలంగాణకు తరలిస్తుండగా పట్టుకున్నారు. దీంతో గంజాయిని సీజ్ చేసి, నలుగురిని అరెస్టు చేశారు. అరెస్టైనవారిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాథోడ్ శ్రీనివాస్(25), రాథోడ్ శ్రీను(23), ఆదిత్య పవాన్(25), రాథోడ్ విక్రమ్ (28)లు ఉన్నట్లు నిర్ధారించారు. బస్తాలోని గంజాయి 25 కేజీలు ఉంది. దీని విలువ రూ.1.50 లక్షలు ఉంటుందని వెల్లడించారు. అరెస్టైనవారిని కోర్టులో బుధవారం హాజరుపరిచినట్లు కలిమెల ఐఐసీ చంద్రకాంత్ తండా తెలిపారు.

రాయగడ: ఆటోలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఒక వ్యక్తిని జిల్లాలోని గుడారి పోలీసులు బుధవారం పట్టుకుని, అతని నుంచి 29.800 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో అరెస్టైన వ్యక్తి గజపతి జిల్లా ఉదయగిరికి చెందిన జోన్స్ బిరా (44)గా గుర్తించారు. గుడారి పోలీసులు తెలియజేసిన వివరాల ప్రకారం ఎప్పటిలాగే పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక ఆటోను ఆపి తనిఖీ చేయగా అందులో గంజాయి పట్టుబడింది. దీనిపై కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టుకు తరలించారు.

ఈదురు గాలులతో వర్షం



రోడ్డుకు అడ్డంగా విరిగిపడిన వృక్షాలు



బాధితులకు టార్పిలిన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



ఎగిరిన ఇంటి పైకప్పు

రాయగడ: జిల్లాలోని పద్మపూర్‌లో మంగళవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో రహదారి పక్కనున్న భారీ వృక్షాలు నేలకొరిగాయి. అదేవిధంగా విద్యుత్ తీగలు తెగిపడడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సమితిలోని ఎంఎల్ క్వార్టర్స్, త్రినాథ మందిరం, బొడొనాలొ తదితర ప్రాంతాల్లో వృక్షాలు పడిపోయి, రాకపోకలు నిలిచిపోయాయి. ఈ గాలుల బీభత్సానికి కుమురుగుడ గ్రామానికి చెందిన స్వాధీన్ సాహు ఇంటి పైకప్పు ఎగిరిపోయింది. బాధితులకు పద్మపూర్ తహసీల్దార్ దీప్తి మయి పాత్రో టార్పలిన్లను బుధవారం పంపిణీ చేశారు.

• ప్రముఖుల విగ్రహాలకు నివాళులు









రాష్ట్ర ప్రభుత్వం కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారానికి ముందుగా నగరంలోని ప్రముఖ కూడళ్లలో ఏర్పాటైన విగ్రహాలకు ఉప ముఖ్యమంత్రులు కనక్ వర్ధన్ సింగ్‌దేవ్, ప్రభాతి పరిడాతో కలిసి మోహన్ చరణ్ మాఝి నివాళులర్పించారు. – భువనేశ్వర్

క్లుప్తంగా

పీడీఎస్ బియ్యం తరలించిన వ్యక్తిపై కేసు నమోదు



విచారణ చేపడుతున్న సీఎస్‌డీటీలు జయలక్ష్మి, రవిశంకర్, శ్రీనివాస్

గంట్యాడ: మండలంలోని చంద్రంపేట గ్రామంలో ఉన్న రైస్ మిల్లు గోదాంకు మంగళ వారం రాత్రి తరలించిన పీడీఎస్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. బుధ వారం ఉదయంగం ట్యాడ సీఎస్‌డీటీ లగుడు జయలక్ష్మి, గజపతినగరం సీఎస్‌డీటీ రవిశంక ర్, ఎస్. కోట సీఎస్‌డీటీ శ్రీనివాస్‌లు చంద్రం పేట మిల్లు వద్దకు చేరుకుని విచారణ చేప ట్టారు. రెండుటన్నుల 300 కేజీల పీడీఎస్ బియ్యం తరలించినట్లు విచారణలో అధికారు లు నిర్ధారించి పీడీఎస్ బియ్యాన్ని తరలించిన బి.ఎల్లాజీ అనే వ్యక్తిపై 6 ఎ కేసు నమోదు చేశారు. బియ్యాన్ని, బియ్యం తరలించిన ఆటోను సీజ్ చేసినట్లు సీఎస్‌డీటీ జయలక్ష్మి తెలిపారు.

పీడీఎస్ బియ్యం స్వాధీనం



అధికారులు స్వాధీనం చేసుకున్న పీడీఎస్ బియ్యం

గుమ్మలక్ష్మీపురం: కురుపాం మండలం పి.లేవిడి నుంచి ఒడిశా వైపు వ్యానులో అక్రమంగా తరలిస్తున్న 50 బస్తాల పీడీఎస్ బియాన్ని విజిలెన్స్ అధికారులు గుమ్మలక్ష్మీపురం మండ లం కళిగొట్టు జంక్షన్ వద్ద స్వాధీనం చేసుకు న్నారు. ఈ మేరకు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి, స్వాధీనం చేసుకున్న బియ్యం బస్తాలను పౌరసరఫరాల అధికారులకు, వాహనాన్ని ఎల్విన్‌పేట పోలీసులకు అప్పగిం చినట్లు డీటీ రాజేంద్ర బుధవారం విలేకరులకు తెలిపారు.

ఫిజికల్ సైన్స్ డైరీ ఆవిష్కరణ



ఫిజికల్ సైన్స్ డైరీని ఆవిష్కరిస్తున్న డీఈఓ పగడాలమ్మ

పార్వతీపురం టౌన్: పార్వతీపురం మన్యం జిలా ఫిజికల్ సైన్స్ టీచింగ్ డైరీని జిల్లా విద్యా శాఖ అధికారి పగడాలమ్మ బుధవారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుల ఫోరం నిర్వహ ణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు సైన్స్‌పై ఉండే భయాందోళన తొలగించే చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. జిల్లా సైన్స్ అధికారి గిరడ లక్ష్మణరావు రూపకల్పన చేసిన ఈడైరీ 240పే జీలతో వినూత్నంగా తయారు చేశారు. అన్ని అంశాలు డైరీలో పొందుపరిచారు. కార్యక్రమం లో జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ పెంట రామకృష్ణ, ఏఎంఓ శ్రీనివాసరావు, ఏఎస్‌ఓ రామకృష్ణ, ఏపీఓ హరిప్రసాద్, మన్యం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సతీష్‌రాజు, బెహరా సంతోష్, పెద ప్రోలు శైలజ, తిరుపతిరావు పాల్గొన్నారు.

బొల్లినేని మెడిస్కిల్స్ విద్యార్థినికి రూ.37 లక్షల ప్యాకేజీ



విద్యార్థిని అభినందిస్తున్న డాక్టర్ బొల్లినేని భాస్కరరావు

శ్రీకాకుళం రూరల్: రాగోలు జెమ్స్ ఆసుప త్రిలోని బొల్లినేని మెడిస్కిల్స్ విద్యార్థిని నిస్సీ ప్రతిభ కనబరిచింది. బ్రిటన్‌లో ఏడాదికి రూ.37 లక్షల వేతన ప్యాకేజీకి ఎంపికైంది. ఈ మేరకు బొల్లినేని మెడిస్కిల్స్ సెంటర్ హెడ్ సీహెచ్ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీఎస్సీ కార్డియోకేర్ టెక్నాలజీ కోర్సు పూర్తిచేసిన నిస్సీ.. ఇంటర్న్‌షిప్ కోసం హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో చేరింది. అందులో పనిచేస్తూ యూకేలోని నేష నల్ హెల్త్ సర్వీసెస్ ప్రతినిధులు నిర్వహించిన ఇంటర్వ్యూలో ఎంపికైంది. ఈమె ఎంపిక పట్ల జెమ్స్ మెడికల్ కాలేజ్ చీఫ్ మెంటార్ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు అభినందించారు.

పైడితల్లికి పట్టువస్త్రాలు

విజయనగరం టౌన్: గానకోకిల సుశీలమ్మ ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం పైడితల్లి అమ్మ వారికి చెన్నై నుంచి పట్టువస్త్రాలను పంపించా రు. అమ్మవారికి పర్వదినాల్లో అలంకరణ చేయాలని ఈఓ డీవీవీ ప్రసాదరావును కోరా రు. ఈ మేరకు ఆమె పంపించిన కొరియర్ అం దిందని ఈఓ బుధవారం తెలిపారు. విజయన గరవాసిగా, అమ్మవారి భక్తురాలిగా సుశీలమ్మ ప్రపంచ దేశాల్లో సంగీతరంగంలో రాణించార న్నారు. ఆమె కోరిక మేరకు అమ్మవారికి పట్టు వస్త్రాలను అలంకరణ చేస్తామన్నారు.

జీవన ఎరువులతో భూసారం

- నత్రజనిని స్థిరీకరించి, భాస్వరం అందజేత
- బ్యాక్టీరియా విస్తరించి పంటలకు మేలు

సీతంపేట: ఖరీఫ్ పంటల సాగుకు రైతులు ఇప్పుడి ప్పుడే దుక్కులు చేస్తూ, పంటపొలాలను తయరు చేసుకుంటున్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 80 వేల హెక్టార్ల వరకు ఖరీఫ్ సీజన్‌లో వివిధ పం టల సాగు జరుగుతుంది. అధికంగా రసాయన ఎరువులు వినియోగించడంతో పంటలు బండబారి పోయాయి. పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవు లు, సూక్ష్మపోషకాలు వంటివి కనిపించకుండా పోతున్నాయి. ఈ పరిస్థితుల్లో భూసారం పెంపుద లకు జీవన ఎరువుల వాడకమే కీలకం. మొక్క ల్లోనూ, పంట భూముల్లో పోషక పదార్థాలను విడు దల చేసి మొక్కలను అందుబాటులోకి తెచ్చే జీవు లను జీవన ఎరువులు అంటారు. జీవన ఎరువుల వాడకం, ప్రయోజనాల గురించి స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త ఎన్.లక్ష్మీనారాయణ రైతులకు ఇలా వివరించారు.



దుక్కి దున్ని పంటపొలాన్ని సిద్ధం చేసిన రైతు



ఎన్.లక్ష్మినారాయణ, శాస్త్రవేత్త, వ్యవసాయ పరిశోధన స్థానం, సీతంపేట

జీవన ఎరువుల్లో రకాలు..

భాస్వరాన్ని వినియోగంలోకి తెచ్చి మొక్కకు అం దించే సూక్ష్మజీవులు నత్రజనిని స్థిరీకరించే విధా నాన్ని బట్టి నత్రజనిని స్థిరపరిచే సూక్ష్మజీవులను రెండు రకాలుగా వర్గీకరించారు.

అజిస్పైరిల్లం..

ఈ బ్యాక్టీరియా మొక్క వేర్ల చుట్టూ పెరుగుతూ అవకాశమున్న చోట వేళ్లలోకి చొరబడి జీవిస్తాయి. ఈ కారణంగా ఈ జీవన ఎరువు స్థిరీకరించిన నత్రజని నేరుగా మొక్కకు ఎక్కువ శాతం అందుబాటులో ఉంటుంది. వరి, చెరకు, పత్తి, మిర్చి, జొన్న, సజ్జ, పొద్దుతిరుగుడు, మొదలైన పంటలకు బాగా ఉపయోగపడుతుం ది. ఎకరాకు రెండు కిలోల జీవన ఎరువును 80–100 కిలోల సేంద్రీయ ఎరువులో కలిపి పొలంలో వేసుకోవాలి.

నీలి ఆకుపచ్చ నాచు..

ఇది నీటి ఆధారిత భూములకు అవసువైన ఎరువు. నీటిలో అభివృద్ధి చెందుతుంది. ఈ ఎరువు మట్టితో కలిపి ఎండిన మట్టి గడ్డల రూపంలో లభ్యమవు తుంది. వరి నాటిన 7–10 రోజుల లోపు నీటి అకు పచ్చ నారు ఎరువు ఎకరాకు 4–6 కిలోల పొలంలో నీటిలో చల్లాలి. నాచు వేసిన తరువాత పొలంలో నీరుండే విధంగా జాగ్రత్త పడాలి. ఈ నాచును మూడు సీజన్ల పాటు క్రమం తప్పకుండా వాడితే ఆ తరువాత పంటలకు కూడా ఉపయోగపడుతుంది.

అజటోబాక్టర్..

ఈ జీవన ఎరువు పత్తి, మిరప, వరి, పొగాకు, చెరకు, జొన్న, పొద్దుతిరుగుడు, మొక్కజొన్న, ఆవాలు, కూరగాయలు, పండ్లు, పూల తోటలకు ఉపయోగపడుతుంది. ఈ బ్యాక్టీరియా నత్రజనిని స్థిరీకరించడమే కాకుండా మొక్కకు కావాల్సిన హార్మోన్లు, విటమిన్లను అందిస్తుంది. దీన్ని ఏ పం టకు వాడినా భూమిలో తగినంత తేమ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. దీనివల్ల పంట దిగుబడి కూడా 15 శాతం పెరుగుతుంది.

మైకోరైజా..

ఇది శిలీంధ్రపు జాతికి చెందిన జీవన ఎరువు. మొక్క వేళ్లు కూడా చొరబడ లేని భూమి అడుగు పొరల్లోకి చొచ్చుకు పోయి మొక్కలకు భాస్వరంతో పాటు సూక్ష్మపోషకాలైన జింక్, కాపర్, సల్ఫేట్, మాంగనీస్, ఇనుము అం దిస్తుంది. మైకోరైజా వాడిన మొక్కలలో నీటి ఎద్దడిని తట్టుకోవడం రోగ నిరోధక శక్తి పెర గడం గమనించవచ్చు. ఎకరాకి 5 కిలోల జీవన ఎరువు వేయాలి. తప్పనిసరిగా విత్తనం కింద మాత్రమే వాడేలా చూడాలి.

భాస్వరాన్ని అందించే జీవన ఎరువులు..

పాస్ఫో బ్యాక్టీరియా మొక్కకు భాస్వరాన్ని అందిం చడంతో పాటు మొక్కలకు కావాల్సిన హార్మోన్లను సరఫరా చేస్తుంది. మొక్కలకు రోగ నిరోధక శక్తి పెంపొందిస్తుంది. దీని వల్ల పంట దిగుబడి పెరుగు తుంది.

మొక్కలతో కలిసి నత్రజని స్థిరీకరణ

లెగ్యూమ్ జాతి పంటలు, పప్పుజాతి పంటలకు నత్రజనిని అందించే జీవన ఎరువు పప్పుజాతి పైర్ల లో ముఖ్యమైన కంది, పెసర, మినుము, వంటి పైర్లకు రైజోబియం కల్చర్‌ను విత్తనానికి పట్టించి వాడాలి. దీన్ని వాడడం వల్ల మొక్క వేళ్లపై లేత గులాబీరంగు కలిసిన బుడిపెలు ఏర్పడతాయి. ఈ బుడిపెలలో ఉన్న రైజోబియం గాల్లోని నత్రజనిని స్థిరీకరించి మొక్కలకు అందిస్తుంది. ఈ రైజోబియం కల్చర్ ఒక్కో పంటకు ఒక్కో ప్రత్యేకత తో ఉంటుంది. రైతులు ఏ పంట వేస్తారో ఆ పం టకు నిర్దేశించిన రైజోబియం మాత్రమే వాడాలి. 100 మిల్లీ లీటర్ల నీటిలో 10 గ్రాముల పంచదార లేదా బెల్లాన్ని లేదా గంజి పౌడర్‌ను కలిపి పది నిమిషాల పాటు మరగబెట్టి చల్లార్చాలి. చల్లారిన ద్రావణం 10 కిలోల విత్తనాలపై చల్లి దానికి 200 గ్రాముల రైజోబియం కల్చర్ పౌడిన బాగా కలిపి విత్తనం చుట్టూ పొరలా ఏర్పడేలా జాగ్రత్త తీసు కోవాలి. రైజోబియం కల్చ ర్‌ను పట్టించిన విత నాలను పది నిమిషాల పాటు నీడలో ఆరబెట్టి పొలంలో విత్తుకోవాలి.

అజోల్లా ..

ఈ జీవన ఎరువు నీటిపై తేలియాడుతూ వరి పొలంలో పెరిగే ఫెర్న్ జాతి చిన్న మొక్క అయిన అజోల్లా, అనబినా అనే సైనో బ్యాక్టీరియాకు ఆశ్రయం కల్పించి నత్రజనిని స్థిరీకరించి వరిపై రుకు అందజేస్తుంది. ఈ జీవన ఎరువు ఒక నత్ర జనిని మాత్రమే గాక, సేంద్రీయ కర్బనం, పొటాషియాన్ని పైరుకు అందిస్తుంది. ఇది భూమి భౌతిక గుణాలను, భూసారాన్ని పెంపొందిస్తుంది. ఈ జీవన ఎరువుల ఉష్ణోగ్రత తక్కువగా ఉండి తగినంత నీటి వసతి, భాస్వరం పోషకం ఉన్నచోట బాగా పెరుగుతుంది. వరినాటిన వారం తరువాత 200 కిలోల అజోల్లా జీవన ఎరువును ఒక ఎకరంలో వెదజల్లి 15–20 రోజుల నీటిపై బాగా పెరగ నివ్వాలి. తరువాత నీటిని తొలగిస్తే 3–4 రోజుల్లో కుళ్లి నత్రజనిని, ఇతర పోషకాలను మొక్కకు అం దిస్తుంది. రైతులు దీన్ని పచ్చిరొట్ట ఎరువుగా పెంచి దమ్ములో కలియదున్నితే ప్రయోజనం అధికంగా ఉంటుంది.

విద్యార్థి కిట్‌ల పంపిణీ పరిశీలన

సీతానగరం: మండలంలోని అన్ని పాఠశాలకు పాఠ్యపుస్తకాల కిట్‌లను సక్రమంగా చేరవేయను న్నట్లు పార్వతీపురం మన్యం .జిల్లా డీఈఓ జి.పగ డాలమ్మ తెలిపారు. ఈ మేరకు బుధవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం, స్థానిక ఉన్నత పాఠశాల నుంచి నిర్దేశించిన పాఠశాలలకు ఎం ఈఓ–1 –2 జి. సూరిదేముడు, ఎంవీ రమణ ఆధ్వ ర్యంలో ఆటోలతో పంపిణీ చేస్తున్న కిట్‌లను డీఈఓ జి. పగడాలమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1వ తరగతి నుంచి 10వ తర గతి వరకూ చదువుతున్న విద్యార్థులకు ఇస్తున్న కిట్ లను గురువారం ఉదయం పాఠశాలలు తెరిచేలోగా చేరవేయాలని సూచించారు. విద్యార్థులందరికీ కిట్ లు అందలేదన్న మాట రానివ్వకుండా ఎంఈఓలు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యార్థు లకు అవసరమైన కిట్‌లు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నందున ఉపాధ్యాయులకు సకాలంలో అప్పగించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ జగదీష్, సీఆర్పీలు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



ఆటోలో తరలిస్తున్న కిట్‌లను పరిశీలిస్తున్న డీఈఓ జి పగడాలమ్మ

వసతిగృహాల్లో స్ప్రేయింగ్ పూర్తి

- డీఎంఓ డాక్టర్ టి.జగన్ మోహనరావు



సమావేశంలో మాట్లాడు తున్న డీఎంఓ డాక్టర్ టి.జగన్ మోహనరావు

పార్వతీపురం టౌన్: పాఠశా లల పునఃప్రా రంభం నాటికి వసతిగృహాల్లో దోమల నివార ణ మందు పిచికారీ పూర్తి కావచ్చిందని పార్వతీపురం మన్యం జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి.జగన్ మోహన రావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన మలేరియా కార్యాలయంలో మాట్లా డుతూ వసతి గృహాల్లో దోమలు వ్యాప్తి చెంద కుండా ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా జిల్లాలో ఉన్న గిరిజన సంక్షేమ, సాంఘిక సం క్షేమ వసతి గృహాల్లో ఏసీఎం5% దోమల మం దు స్ప్రేయింగ్ చేయించామని, తద్వారా పాఠ శాలలు ప్రారంభం నాటికి దోమల ప్రభావం తగ్గి విద్యార్థుల్లో సీజనల్ జ్వరాలు ప్రబలకుం డా జాగ్రత్త పడవచ్చన్నారు. ఇప్పటికే మలే రియా ప్రభావిత గ్రామాల్లో మొదటి విడత దోమల మందు పిచికారీ కొనసాగుతోందని, 287 గ్రామాల్లో పూర్తి కావచ్చిందని ఇంకా 114 గ్రామాల్లో జరగనుందని తెలిపారు. వసతి గృ హాల పరిధిలో వైద్య సిబ్బంది వద్ద అవసర మైన జ్వర నిర్ధారణ పరీక్షలు, మందులు అం దుబాటులో ఉంచాలని, పలు గ్రామాల నుంచి హాస్టల్స్‌లో చేరబోయే విద్యార్థుల ఆరోగ్యంపై వైద్యసిబ్బంది దృష్టి సారించాలని సూచిం చారు.

గీత కార్మికులకు వైన్‌షాపులివ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా నాయకుడు అప్పారావు

విజయనగరం పూల్‌బాగ్: తెలుగుదేశం పార్టీ హామీ ఇచ్చిన విధంగానే రాష్ట్రంలో ఉన్న కల్లుగీత కార్మికు లకు 40శాతం వైన్ షాపులను కేటాయించాలని ఆం ధ్రప్రదేశ్ కల్లు గీత కార్మిక సంఘం విజయనగరం జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధ వారం విజయనగరం జిల్లా కేంద్రంలోని కేఎల్ పురం (సీఐటీయూ కార్యాలయం)లో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే యాత సాధికారత కార్పొరేషన్ చైర్మన్ పదవి విజయనగరం జిల్లాకు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఉత్తరాంధ్ర జిల్లాల్లో విజయన గరం జిల్లాలోనే యాత కులస్తులు అధికంగా ఉన్నా రన్నారు. వైన్ షాపుల్లో ఉద్యోగులుగా కల్లు గీత కార్మిక కుటుంబాలకే అవకాశం కల్పించాలని కోరారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో సుమారు ఆరు లక్షల మంది యాత కులస్తులు ఉన్నారని స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచి ఇంతవరకు ఒక్క ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కానీ లేరన్నారు. కల్లు గీత కార్మికులకు రూ.4వేలు పింఛన్లు, చంద్రన్న బీమా కింద రూ.పది లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాత కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జమ్మల అప్పా రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సిమ్మ అప్పారావు, జిల్లా కన్వీనర్ కొలుసు శ్రీను, కోశాధికారి బంగారు నాయుడు, యాత సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొర్లె సూరిబాబు, శెట్టి బలిజ సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షుడు గుత్తుల మధుసూ దన్ రావు, సొసైటీ ప్రెసిడెంట్లు అప్పల స్వామి, జి.దేవుడు, రమణ తదితరులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి

- జిల్లా రవాణా శాఖాధికారి శశి కుమార్
- 37 ఆటోలపై కేసులు



పట్టణంలో వాహన తనిఖీలు చేస్తున్న అధికారులు

పార్వతీపురంటౌన్: జిల్లాలో ఈ మధ్యకాలంలో ఆటో రిక్షాలలో అధిక ప్రయాణికులతో ప్రయాణి స్తూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ ఉన్నతాధికారులు, కలెక్టర్ ఆదే శాల మేరకు జిల్లా రవాణా శాఖ మూడు రోజులుగా ఆటో రిక్షాలను ప్రత్యేక తనిఖీ చేస్తున్నట్లు పార్వ తీపురం మన్యం జిల్లా రవాణా శాఖాధికారి శశికు మార్ తెలిపారు. ఈ నేపథ్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి 37 ఆటోలపై కేసు లు నమోదు చేసి అపరాధ రుసుము వసూలు చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన పత్రాలు లేని కొన్ని ఆటోలను సీజ్ చేశామన్నారు. అధిక ప్రయాణికులతో ప్రయాణం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా వాహనాలు నడపడంపై ఆటో డ్రైవర్స్‌కు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. జిల్లాలో గల 81 స్కూల్, కాలేజీ బస్సులలో నేటి వరకు 60 స్కూల్స్, కాలేజీ బస్సులకు వాహన సామర్థ్యం పునరుద్ధరించామని వాహన సామర్థ్యం పునరుద్ధరణ చేసుకోని మిగిలిన 21 స్కూల్, కాలేజీ బస్సుల యాజమాన్యం వెంటనే వాహన సామర్థ్య పునరుద్ధరణ చేసుకోవాలని కోరారు.

రోటరీ పురస్కారాలు ప్రదానం



ప్రొఫెసర్ పుష్పనాథాన్ని సత్కరిస్తున్న దృశ్యం

విజయనగరం: ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ప్రావీణ్యం కనబరిచిన వారికి రోటరీ పురస్కార్ కార్యక్రమంలో భాగంగా బుధవారం అవార్డుల ప్రదానోత్సవం చేశారు. రోటరీ క్లబ్ విజయనగరం సెంట్రల్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్‌వీఎన్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు, వ్యాపార రంగంలో రాణించిన వారికి అవార్డులు అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు వీవీ రాజేష్ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా వినియోగ దారుల కమిషన్ అధ్యక్షుడు నాగ సుందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉద్యోగ వ్యాపార రంగాల లో విజయవంతంగా సేవలు అందిస్తున్న వారిని ప్రశంసించారు. సామాజిక అభివృద్ధిలో ఉద్యోగ, వ్యాపార వర్గాల పాత్ర క్రియాశీలకమైనదని పేర్కొ న్నారు. మహేశ్వరి ఫ్లోర్ మిల్స్ యజమాని, హార్మోని కంపెనీ వ్యవస్థాపకుడు దిలీప్, ప్రొఫెసర్ డాక్టర్ కె.పుష్పనాథం లను ఈ సందర్భంగా సత్కరించారు. పలువురు ప్రభుత్వ ఉద్యోగులను సత్కరించి, రోటరీ పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వీవీ రాజేష్, సెక్రటరీ అరుణ్ కుమార్ సాదాని, ఒకేషనల్ సర్వీస్ డైరెక్టర్ వీఎస్.కిరణ్‌కుమార్, చైర్మన్ జి.జగదీష్, జయకృష్ణ, కాపుగంటి ప్రకాశ్‌లతోపాటు ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంతలో సౌకర్యాలు మెరుగుపర్చాలి



పెదమానాపురంలో వారపు సంతలో పశువులు షెడ్డులను పరిశీలిస్తున్న కమిటీ సభ్యులు



వారపు సంత నిర్వహణకు నిబంధనలు చదువుతున్న కార్యదర్శి వాసంతి

దత్తిరాజేరు: మండలంలోని పెదమానాపురం వారపు సంతలో ఉన్న సౌకర్యాలతో పాటు కొత్త సౌకర్యాలు కల్పించి మరింత మెరుగుపర్చాలని గజపతినగరం మార్కెట్ కమిటీ కార్యదర్శి చంద్ర మౌళి అన్నారు. ఈ మేరకు బుధవారం సంత ఆవర ణలో పంచాయతీ కార్యదర్శి వాసంతి అధ్యక్షతన సంత యజమానులు, త్రిసభ్యకమిటీ సభ్యులైన పోలీస్, రెవెన్యూ, పశు వైద్యాధికారులతో లైసెన్స్ రెన్యువల్ గురించి సంతలో నిర్వహించిన సమావే శంలో ఆయన మాట్లాడారు. దూర ప్రాంతాల నుం చి పశువుల కొనుగోలు, అమ్మకాలకు వచ్చే వ్యాపా రులకు తాగునీరు, నీడ షెడ్డులు తప్పనిసరిగా ఉం డాలని ఆయన సూచించారు. పశువులను లారీలో ఎక్కించేటప్పుడు గాయాలపాలు కాకుండా ర్యాం పుల నిర్మాణం, సీసీ కెమెరాల ఏర్పాటు, తాగునీటి బోర్లు, పశువులు షెడ్డుల నిర్మాణం తదితర సౌక ర్యాలు కల్పించినట్లు సంత నిర్వాహకులు రౌతు విజయలక్ష్మీరాము, గోవింద్, కనిమెరక తిరుపతి అధికారులకు వివరించారు. అనంతరం ఆయన సంతలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు చూసి సంతృ ప్తి వ్యక్తం చేశారు. సంత నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరలో లైసెన్స్ మంజూరు చేయనున్నట్లు కమిటీ సభ్యులు నిర్వాహకులకు హామీ ఇచ్చారు.

ప్రభుత్వ ఐటీఐలో అప్రెంటిస్ మేళా రేపు

బొబ్బిలి: స్థానిక ప్రభుత్వ ఐటీఐలో ఈనెల 14న అప్రెంటిస్ షిప్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ జీవీ రమణారావు ఒక ప్రకటనలో తెలిపారు.

హైదరాబాద్‌లోని మేథో సర్వో కంపెనీలో 200 ఖాళీలను భర్తీ చేసే నేపథ్యంలో మేళా నిర్వహిస్తు న్నట్లు చెప్పారు. ఐటీఐలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ ట్రేడ్‌లలో ఉత్తీర్ణులైన వారు అర్హులని, ఆసక్తి ఉన్న వారు ఈనెల 14న ఉదయం 10 గంటలకు అన్ని ధ్రువీకరణ పత్రాలు, ఫొటోలతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.14,200 శిక్షణ భృతితో పాటు డ్యూటీలో సబ్సిడీ ధరలతో కూడిన ఆహారం ఇవ్వనున్నట్లు చెప్పారు.

రామతీర్థంలో అభివృద్ధి పనులు

నెల్లిమర్ల రూరల్: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం సీతారామస్వామి దేవస్థానంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మంజూరైన నిధులతో అభివృద్ధి పను లు చురుగ్గా కొనసాగుతున్నాయి. దేవస్థానం వెలు పల అభివృద్ధి పనులు చేపట్టేందుకు గత ప్రభుత్వం రూ.కోటి నిధులను మంజూరు చేసింది. ఆ నిధుల తో ఇప్పటికే శాశ్వత యాగశాల నిర్మాణం పూర్తిచేసి ప్రారంభోత్సవాన్ని కూడా నిర్వహించారు. ప్రస్తుతం ఆలయం వెలుపల ఫ్లోరింగ్ పనులు చురుగ్గా కొనసాగుతుండడంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వయోజనులకు బీసీజీ టీకా



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ భాస్కరరావు

విజయనగరం ఫోర్ట్: వయోజనులకు వేసే బీసీసీ టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎస్.భాస్కరరావు వైద్యసిబ్బం దిని ఆదేశించారు. తన చాంబర్‌లో బుధవారం సాయంత్రం బీసీజీ టీకా వాల్‌పోస్టర్లను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు ప్రత్యేక కేటగిరీలలో గుర్తించిన వయోజనులకు ప్రతి గురువారం అన్ని ఆరోగ్య కేంద్రాల్లో బీసీజీ టీకా వేస్తున్నట్లు చెప్పారు. 60 సంవత్సరాలు పైబ డిన వారు, మధుమేహం ఉన్నవారికి, ధూమపానం అలవాటు ఉన్నవారికి గడిచిన ఐదేళ్లలో క్షయ వ్యాధి సోకి తగ్గిన వారికి, గత మూడు సంవత్సరాల్లో క్షయరోగుల కుటుంబ సభ్యులకు టీకా వేస్తామని చెప్పారు. టీకా తీసుకున్న తరువాత సంబంధిత వ్యక్తులు గోకడం, రుద్దడం, ఎక్కువ సార్లు తుడవ డం చేయకూడదన్నారు. కొన్నిచోట్ల సోమవారం కూడా టీకా వేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమం లో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కె.రాణి, ఎపిడిమాలజిస్టు డాక్టర్ వెంకటేష్, డీపీహెచ్‌ఎన్‌ఓ మామిడి సత్యవతి, డిప్యూటీ డెమో రమణ, తదిత రులు పాల్గొన్నారు.

వేతనదారులకు ‘ఉపాధి’

- 1.12 కోట్ల పనిదినాల కల్పన
- రోజుకు 2.10 లక్షల మంది పనికి హాజరు
- జిల్లాలో జాబ్ కార్డులు 3.45 లక్షలు
- రూ.256.55 కోట్లు వేతనాల చెల్లింపు



గంట్యాడ మండలంలో పని చేస్తోన్న ఉపాధిహామీ వేతనదారులు

విజయనగరం ఫోర్ట్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అధిక సంఖ్యలో వేతనదారు లకు పని కల్పించారు. ఈ మేరకు విజయనగరం జిల్లాలో 2024–25 ఆర్థిక సంవత్సరంలో 1.12 కోట్ల పనిదినాలు కల్పించారు. జిల్లాలో జరుగు తున్న ఉపాధి పనులకు ప్రతిరోజూ లక్షలాది మంది వేతనదారులు వెళ్తున్నారు. వేసవిలో ఎటువంటి పనులు ఉండని నేపథ్యంలో వేతనదారులు ఎక్కు వ మందికి పనికి వస్తున్నారు. ఉదయం 5 గంట లకే పనికి వెళ్తూ ఎంతతీవ్రత ఎక్కువ కాకముందు ఇంటికి వస్తున్నారు.

లక్షల్లో వేతనదారులు

జిల్లాలో 3.45 లక్షల జాబ్‌కార్డులు ఉన్నాయి. వాటి లో 6.05 లక్షలమంది వేతనదారులు ఉన్నారు. 2024–25 సంవత్సరంలో రోజుకి 2.10 లక్షల మం ది వేతనదారులు పనికి హాజరవుతున్నారు. వేతన దారులకు ఇప్పటివరకు రూ.256.55 కోట్లు చెల్లిం పులు జరిగాయి. చేపట్టే పనులు ఉపాధి హామీ పథకం ద్వారా నీటి వనరులు, వాగులు, కుంటలు, చెరువుల ఆధునికీకరణ, పొలాల చుట్టూ సరిహద్దు అంతర్గతంగా కందకాలు, పంట కుంటలు, ఊట కుంటలు, ఇంకు డు గుంతలు తవ్వడం వంటి పనులు చేపడతారు. రైతుల పొలాల్లో ఉద్యాన, పండ్ల తోటల పెంపకం చేపడతారు.

అధికసంఖ్యలో వేతనదారులు

ఉపాధి హామీ పనులకు ప్రతిరోజూ అధిక సంఖ్యలో వేతనదారులు వస్తున్నారు. ఇప్పటివరకు కోటికిపైగా పని దినాలు కల్పించాం.

జి. ఉమాపరమేశ్వరి, పీడీ, జిల్లా నీటియాజమాన్య సంస్థ